02ATP27_02ATP27.qxd 14-08-2025 PM 10:48 Page 1



## సిఆర్‌సి వంద శాతం పూర్తి కావాలి తహసిల్దార్



సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్

డి.హిరెహాళ్ ఆగస్టు 14 ప్రభాతవార్త

కౌలు రైతులకు సంబంధించిన సర్టిఫికెట్లను వందశాతం పూర్తిచేసి జిల్లాలో మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని తహసిల్దార్ శ్రీనివాసులు వీఆర్వోలకు సూచించారు. గురువారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ విఆర్వోలు, కార్యాలయ సిబ్బందితో పాలనాపరమైన సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించి నిర్ణయించిన సమయానికి టార్గెట్ పూర్తి చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలోని 18 రెవెన్యూ గ్రామాల్లో 265 మంది కౌలు రైతులు ఉన్నారని అందులో ఇప్పటివరకు 30 మందికి సంబంధించిన కౌలు రైతుల సర్టిఫికెట్లు పూర్తి చేయడం జరిగిందని మరో 235 మంది కౌలు రైతుల సర్టిఫికెట్లను కేటాయించిన సమయంలో గా పూర్తి చేయాలని పూర్తి చేయని వీఆర్వోలు కారణాలు చెబితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. రైతులకు సంబంధించిన వెబ్ లాండ్ ధ్రువీకరణలను పూర్తిస్థాయిలో పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వివిధ కారణాలతో సాకులు చూపకుండా సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత మీదేనని కార్యాలయ సంబంధిత సిబ్బందికి తెలిపారు. మండల పరిధిలోని 11 రెవిన్యూ గ్రామాల లో 4436 మంది అర్హులైన రైతులకు రైతు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరయ్యాయని మరో 2250 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు కావాల్సి ఉందన్నారు. వారికి కూడా త్వరలోనే మంజూరు చేయించేందుకు చర్యలు చేపడతామని పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరైన రైతులకు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని తహసిల్దార్ విఆర్వోలకు చెప్పారు. మొదటి విడత రిసర్వే లో జాయింట్ ఎల్పిఎం లు ఉన్నందున సమస్య ఉత్పన్నమై పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు కాలేదని జాయింట్ ఎల్పిఎం లకు తగిన పరిష్కారం చూపి త్వరలోనే ఆ రైతులకు కూడా పట్టాదార పాసు పుస్తకాలు మంజూరు చేయిస్తామని తాసిల్దార్ ఈ సందర్భంగా తెలిపారు. విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున మండలంలో ఎక్కడ ఎలాంటి విపత్తులు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సమస్యను ముందుగా గుర్తించి తన దృష్టికి తెస్తే అవసరమైన చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా వెంటనే జాగ్రత్తలు చేపట్టడం జరుగుతుందని తాసిల్దార్ విఆర్ఓ లకు సూచించారు.

## పెనుకొండ మాదే పులివెందుల మాదే

### ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు సంబరాల్లో తెలుగు తమ్ముళ్లు.



తెదేపా నాయకులు కార్యకర్తలు టపాసులు పేలుస్తూ సంబరాలు చేసుకుంటున్న దృశ్యం.

రొద్దం. ఆగస్టు 14 ప్రభాతవార్త.

కడప జిల్లా ఇన్చార్జ్ బీజీ సంక్షేమ ఈ ఎస్ డబ్ల్యూ చేనేత జోలి శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో జెడ్పిటిసి ఉపఎన్నిక పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు మండల కేంద్రమైన రొద్దంలో సింగల్ విండో అధ్యక్షుడు నీరుగంటి వీరాంజనేయులు ఆధ్వర్యంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు టపాసులు పేలుస్తూ మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా తెదేపా నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ సర్కిల్ నుండి మెయిన్ బజార్ వరకు ర్యాలీ చేపట్టి సవితమ్మ నాయకత్వం వర్ధిల్లాలి జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తూ పెనుకొండ మాదే పులివెందుల మాదే మంత్రి సవిత కు తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వైయస్ జగన్మోహన్ రెడ్డి అడ్డాను పటాపంచలు చేస్తూ పులివెందుల, ఒంటిమిట్ట తెలుగుదేశం అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకొని ఈ రోజున చంద్రబాబు నాయుడుకు నారా లోకేష్ కు ఒక బహుమతి అందించడం జరిగిందని ఇప్పటికైనా వైయస్సార్ పార్టీ అధినేత నాయకులు ఆగడాలు అరాచకాలు మానుకొని ప్రజల మన్ననలు పొందే విధంగా మలుచుకుంటే బాగుంటుందని హితవు పలికారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిన్నప్పయ్య కలిపి సింగల్ విండో అధ్యక్షుడు రామచంద్ర మార్కెట్ యార్డ్ మెంబర్ తిరుపాల్ నాయుడు క్లస్టర్ ఇంచార్జ్ సిద్దన్న చంద్రశేఖర్ హనుమన్న రామకృష్ణ ఆదిశేషు మురళి రుద్రప్రసాద్ సురేష్ నాగ కృష్ణ ముత్యాలు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పులివెందుల తీర్పుతో ప్రజలు జగన్ పై కక్ష తీర్చుకున్నారు.... టిడిపి

రాయదుర్గం ఆగస్టు 14 ప్రభాతవార్త



వినాయక సర్కిల్లో సంబరాలు చేసుకున్న టిడిపి నాయకులు

పులివెందుల తీర్పుతో జగన్ పై ఆ ప్రాంత ప్రజలు కక్ష తీర్చుకున్నారని రాయదుర్గం తెలుగుదేశం నాయకులు ఎ ట ణ అధ్యక్షుడు వనవులేటి రాజు కౌన్సిలర్ ప్రశాంతి తదితరులు పేర్కొన్నారు పులివెందుల తీర్పు జగన్కు చెంపపెట్టు అని వ్యాఖ్యానించారు గురువారం రాయదుర్గం పట్టణంలో పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా పట్టణ అధ్యక్షుడు పసుపులేటి రాజు ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపిందని అన్నారు జగన్ అడ్డాలో టీడీపీ జెండా ఎగురవేశామని అన్నారువైసీపీ అధినేత జగన్ పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో పులివెందుల తీర్పు చెబుతోందని వైసీపీ అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా దక్కలేదని ఎద్దేవా చేశారు. గతంలో పులివెందులలో ఓటర్లు ధైర్యంగా ఓటు వేసే పరిస్థితి లేదని... ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు ధైర్యంగా ఓటు వేశారనిఅన్నారు. పులివెందుల ఓటమి జగన్ కు చెంపదెబ్బ అని సీఎం చంద్రబాబు వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా జగన్ అనుచితంగా మాట్లాడటం వైసీపీ విష సంస్కృతికి నిదర్శనమని అన్నారు. ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని, విలువను పులివెందుల ప్రజలు పెంచారని తెలిపారు. ఓవైపు తనకు రక్షణ పెంచాలని కోరుతున్న జగన్... మరోవైపు పోలీసులపై నమ్మకం లేదంటూ వారిని దూషించడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాజుల వెంకటేశులు గడ్డిపూడి మహబూబ్ బాషా బండి భారతి పై తోట సిద్దన్న బంగి శంకర్ డీలర్ల అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన జి.సి. శ్రీధర్



టిడిపి కండువా వేస్తున్న బాలయ్య

హిందూపురం ఆగస్టు 14 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నందమూరి బాలకృష్ణ సమక్షంలో సీనియర్ నాయకులు జి.సి. శ్రీధర్ తన వర్గీయులతో తెలుగుదేశం పార్టీలో చేరారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం బాలయ్య ఇక్కడికి వచ్చిన సందర్భంగా సాయంత్రం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జెవి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలయ్యను వారు ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఉదయం జేవిఎస్ పారడైజ్ నుంచి రైల్వే రోడ్డులో శ్రీధర్ వర్గీయులు ఎమ్మెల్యే కార్యాలయానికి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ సాధుచెట్టి సంఘం అధ్యక్షుడుగా తాను సంఘం అభివృద్ధికి కృషిచేయడంతోపాటు బాలయ్య సారథ్యంలో తెలుగుదేశం పార్టీ మరింత పటిష్టతకు పనిచేస్తానని చెప్పారు.





బాలయ్యను సత్కరిస్తున్న దృశ్యం

## ముచ్చట గొలిపిన శ్రీకృష్ణ గోపికల ప్రదర్శన



శ్రీకృష్ణ వేషధారణలో విద్యార్థులు

హిందూపురం టౌన్

ఆగస్టు 14 ప్రభాతవార్త

శ్రీ కృష్ణాష్టమి వేడుకలు పట్టణంలోని బెంగళూరు రోడ్ లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందస్తు వేడుకలు భాగంగా విద్యార్థులచే శ్రీ కృష్ణుడు, రాధ వేషదారులుచే నృత్యం, ఉట్టి కొట్టడంలాంటి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎఒ ప్రభాకర్ రెడ్డి, డీన్ నాగరాజు ప్రైమరీ ఇంచార్జ్ కాత్యాయిని, అరుణ, ప్రిప్రైమరీఇంచార్జి, నవత, శ్వేత పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన మీడియా కోఆర్డినేటర్

హిందూపురం ఆగస్టు 14 ప్రభాతవార్త



మాజీ సీఎంతో ప్రణయ్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని హిందూపురం వైసిపి మీడియా కోఆర్డినేటర్ ప్రణయ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం అనంతపురంలో ఓ వివాహ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జగన్ బెంగళూరు వచ్చారు. స్థానిక జక్కూర్ ఏయిరోడ్రంలో ప్రణయ్ రెడ్డి తదితరులు కలిశారు.

## విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

### -ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



వసతిగృహాలు, కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

చిలమత్తూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త

చిలమత్తూరు మండలంలోని టేకులోడు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో దాదాపు 8.65 కోట్లతో నిర్మించిన వసతిగృహాలు, కంప్యూటర్ ల్యాబ్‌ను గురువారం హిందూ పురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాఖీ పండుగ సందర్భంగా విద్యార్థినులు, మహిళలు ఎమ్మెల్యే బాలకృష్ణకు రాఖీ కట్టి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు 46.70 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. పులివెందుల ఎన్నికలపై స్పందించిన బాలకృష్ణ అవి ప్రజాస్వామ్యబద్ధంగానే జరిగాయని, కూటమి విజయం ప్రజల తీర్పని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర నిధులను ప్రజా సంక్షేమానికి వినియోగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, లక్ష్మినారాయణయాదవ్, ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, మండల కోఆర్డినేటర్ రంగారెడ్డి, శ్రీదేవి, సింగిల్ విండో చెన్నమ్మ, నందీశప్ప, విజయ్‌కుమార్, గంగాధర్, ఎంఇఒ-1 హనుమంతరెడ్డి, టేకులోడు గురుకులం ప్రిన్సిపాల్ శోభారాణి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొడికొండ రోడ్లపై మురుగునీరు తొలగింపు

### -వార్త కథనంతో కదిలిన అధికారులు



రోడ్డుపై మురుగునీటిని తొలగిస్తున్న పంచాయితీ కార్మికులు

వార్త ప్రభావం

చిలమత్తూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త

మండలంలోని కొడికొండ గ్రామంలో రోడ్లపై పేరుకుపోయిన మురుగునీటిని గురువారం తొలగించారు. మండలంలో నెలకొన్న పారిశుధ్య సమస్యలపై బుధవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన "అధ్వానంగా పారిశుధ్యం" అనే కథనానికి అధికారులు స్పందించారు. దీంతో కొడికొండ పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర కొడికొండ గ్రామంలోని రోడ్లపై పేరుకుపోయిన మురుగు నీటిని తొలిగించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో గ్రామంలో కొంతమేరకు పరిశుభ్రత నెలకొందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జడ్పిటిసి ఉప ఎన్నికలో పులివెందుల ప్రజలదే విజయం

### ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ

కనేకల్లు ఆగస్టు 14 ప్రభాతవార్త

కడప జిల్లాలో జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలో జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయి కాబట్టి ఈ విజయం పులివెందుల ప్రజలదేనని రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా కనేకల్ మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ అడుగడుగున అరాచకాలు సృష్టిస్తూ ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ వైసీపీ నాయకులు ఏలుతూ వస్తున్నారు.తొలిసారిగా పులివెందులలో స్వేచ్ఛాయుతంగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు. పులివెందులలో ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే ఎలా ఉంటుంది అనేదానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రాతనిత్యం మొహిస్తున్న పులివెందుల జడ్పిటిసి వైసిపి అభ్యర్థికి డిపాజిట్ కూడా కోల్పోయాడు అన్నారు . అంటే జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనపై పులివెందులలో ఎంత వ్యతిరేకత ఉందో తెలుస్తుంది కడపజిల్లాలో టిడిపి ఎంత బలంగా ఉందో ఈరెండు ఉపఎన్నికలే నిదర్శనం అన్నారు వైసీపీ హేతర నేతల నామినేషన్లు వేసే పరిస్థితిలే ఆనాడు జగన్మోహన్ రెడ్డి పాలనలో లేవన్నారు. ఓటరు తమ అభిప్రాయాన్ని స్లిప్పుల రూపంలో విజయం చేకూరింది అన్నారు ఇది ముమ్మాటికీ పులివెందుల ప్రజల విజయమే అన్నారు. ఒకనియంత ప్రాతనిద్యం వహిస్తున్న నియోజకవర్గంలో టిడిపి నాయకత్వం గట్టిగా నిలబడి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి గెలవడం అభినందనీయం అన్నారు. ఏడాది ఎన్డీఏ పాలనకు పులివెందుల ప్రజల ఇచ్చిన ఫలితం అన్నారు ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి మాజీ చైర్మన్ ఎస్కె మల్లికార్జున క్లస్టర్ ఇన్చార్జ్ ఆనందరాజులు సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు నాగార్జున. ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షులు కందూరి చంద్రశేఖర్ గుప్తా చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ కన్వీనర్ లాలెప్ప మాజీ కన్వీనర్ సుదర్శన్ చాందు భాష హనుమాపురం సర్పంచ్ జయరామ్ చౌదరి శరభన్న గౌడ తదితర నాయకులు పాల్గొన్నారు

## రూరల్ బ్యాంకు అధ్యక్షులుగా వాల్మీకి నాగార్జున



నూతన అధ్యక్షులుని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాలువ

కనేకల్లు ఆగస్టు 14 ప్రభాతవార్త

కనేకల్ మండల కేంద్రంలోని రూరల్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులుగా వానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాల్మీకి నాగార్జున గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి విచ్చేశారు. ఎంతో కాలంగా ఈ ఎన్నికలు నిర్వహణ ఎట్టికెలకు గురువారం నిర్వహించారు. ముందుగా శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులకు ప్రత్యేకంగా బాణాసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించి శాలువా కప్పి పులమాలతో అందరినీ సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వాల్మీకి నాగార్జున మాట్లాడుతూ. సొసైటీ అభివృద్ధికి నా వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు ముఖ్యంగా రైతులు పడుతున్న ఇబ్బందులను అధిగమించి అభివృద్ధి పయనంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్.కె మల్లికార్జున కన్వీనర్ లాలెప్ప మాజీ కన్వీనర్ సుదర్శన్ ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షులు కందూరి చంద్రశేఖర్ గుప్తా క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డ్‌లో...డైరెక్టర్ కుర్చీ దక్కించుకున్న దేవాంగం శీన

### - ఎన్నికకు సహకరించిన మంత్రి సవితమ్మ, మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, నిమ్మల శ్రీధర్, పార్టీ క్యాడర్‌కు రుణపడి ఉంటా



మార్కెట్‌యార్డ్ డైరెక్టర్‌గా ఎన్నికైన శ్రీనివాసులు (ఫైల్‌ఫోటో)

గోరంట్ల, ఆగస్టు 14 ప్రభాతవార్త

గోరంట్ల మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ల నియామకంలో పార్టీకి నిరంతరం కష్టపడ్డ క్యాడర్‌కు ప్రాధాన్యతనిస్తూ మంత్రి సవితమ్మ గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, బిసి నేత దేవాంగం శ్రీనివాసులుకు గోరంట్ల మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా నియమించడంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి అధిష్టానం నుండి వెలువడిన జాబితాలో దేవాంగం శ్రీనివాసులుకు చోటు దక్కింది. ఈ నేపథంలో నూతనంగా గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా నియమితులైన దేవాంగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పార్టీలో పనిచేసిన దానికి గుర్తింపుగా మంత్రి సవితమ్మ, మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, టిడిపి సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్‌తో పాటు పార్టీ క్యాడర్ నాపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇస్తూ వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. గతంలో దేవాంగం శ్రీనివాసులు టిఎన్‌ఎస్‌ఎఫ్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. ఒక బిసి వర్గానికి చెందిన దేవాంగం శ్రీనివాసులకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా అవకాశం ఇవ్వడంపై బిసి వర్గాల్లోను, దేవాంగ సామాజిక వర్గంలోనూ ఆనందం వ్యక్తమవుతోంది.

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు రాఖీ కట్టిన నైరుతిరెడ్డి



మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రాఖీ కడుతున్న నైరుతిరెడ్డి

గుంతకల్లు, ఆగస్టు 14 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి గురువారం రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం నగరంలో జరిగిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి కుమారుని వివాహానికి వైఎస్ జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌ను నైరుతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు.

## ఉరవకొండలో బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

### - హాజరైన బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి
### - జాతీయ జండాలు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినులు



ఉరవకొండలో జరిగిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఇతర బీజేపీ నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ జరిగింది. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీలో బీజేపీ సీనియర్ నాయకులు, రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. జాతీయ



క్లాక్‌టవర్ కూడలిలో విద్యార్థినులతో మానవహారం దృశ్యం

జండాలను చేతబట్టిన బీజేపీ నాయకులు, విద్యార్థినులు నినాదాలు చేస్తూ పట్టణ ప్రధాన వీధిలో ర్యాలీ నిర్వహించి స్థానిక క్లాక్‌టవర్ కూడలిలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అక్కడే మానవహారంగా ఏర్పడి దేశభక్తి ఉట్టిపడేలా నినదించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యతన్నారు. దేశ భక్తి ఉట్టిపడేలా ప్రతిఒక్కరూ తమ ఇంటిపై మువ్వన్నెల జండాను ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.హెచ్.బి.షాషావలి, అధ్యాపకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదినేని లక్ష్మినారాయణ, బీజేవైఎం నాయకులు రమేష్, బాలకృష్ణ, బీజేపీ నాయకులు జెట్టి గోపాల్, సిద్దప్ప, హరిప్రసాద్, సౌభాగ్య, వన్నప్ప, నిరంజన్‌శెట్టి, బెస్త రామాంజినేయులు, మహిళా మోర్చ నాయకులు అంజలి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ శివన్న కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

### - శివన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి



కామ్రేడ్ ఎస్.శివన్న చిత్రపటంవద్ద నివాళలర్పిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు

ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త

ఈనెల 6వ తేదీన అనారోగ్యంతో మరణించిన సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎస్.శివన్న కుటుంబాన్ని గురువారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ పరామర్శించారు. ఉదయం ఉరవకొండ పట్టణంలోని శివన్న ఇంటికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి కామ్రేడ్ ఎస్.శివన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె.రామకృష్ణ మాట్లాడుతూ శివన్న మరణం పార్టీకు తీరని లోటని ఆయన కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, నాయకులు సుల్తాన్, సంగప్ప, చిరంజీవి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, ఆగస్టు 14 ప్రభాతవార్త

పట్టణములోని పద్మావతి గోవిందరాజులు కళ్యాణమండపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు హాజరై ఆశీర్వదించారు. కందుకూరు మండలం పాలూరు గ్రామానికి చెందిన మాజీ మండల పార్టీ అధ్యక్షులు జండా వెంకటేశులు కూతురు సరిత వెడ్స్ మంజునాథ్ వివాహ వేడుకలకు ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా హర్ ఘర్ తిరంగా"

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 14, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ హర్షలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు అంతా కలిసి జాతీయ పతాకాలతో కళ్యాణదుర్గం పట్టణంలోని టీ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. మానవహారంగా ఏర్పడి దేశభక్తి గూర్చి వివరించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కే రవిశంకర్ కళ్యాణదుర్గం పట్టణంలోని రెవెన్యూ కాలనీలో ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ హర్షలత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి శేషయ్య అధ్యాపకులు రాధాకృష్ణ, కవిత ప్రభావతి, జోష్ణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేపడుతున్న అధికారులు, విద్యార్థులు

# దాతల సహకారంతో బ్యాంకు అభివృద్ధి

-బ్యాంకు అభివృద్ధికి అందరూ సహకరించండి -మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి , పాల్గొన్న సిబ్బంది, ఖాతాదారులు

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త**
దాతల సహకారంతో నేడు టౌన్ బ్యాంకు మళ్లీ అభివృద్ధి బాట పట్టిందని మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక టౌన్ బ్యాంక్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రుణాలు రికవరీ చేయకపోవడంతో బ్యాంకు దివాలాతీసిందన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఆ బ్యాంకును కాపాడుకోవడం కోసం ప్రముఖులతో సమావేశం నిర్వహించామన్నారు. దీంతో 125 మంది సభ్యులు దాదాపు 3 కోట్ల వరకు షేర్ అమౌంట్ చేశారని, దీంతో బ్యాంక్ యదాస్థితికి చేరిందన్నారు.

ఆ ప్రముఖులు చేసిన సహకారం వల్ల 50 కోట్లకు టర్నోవర్ అయిందన్నారు. ఈ రోజు బ్యాంక్ డిపాజిట్ 25 కోట్లు, రుణాలు 15 కోట్లు, ఇన్వెస్ట్‌మెంట్ కింద 10 కోట్లు వుందన్నారు. ప్రస్తుతం బ్యాంకులో గృహ రుణాలు పొందడానికి దాదాపు 20 లక్షల వరకు మంజూరు చేస్తోందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని బ్యాంకుకు సహకరించాలన్నారు. అనంతరం షేర్ అమౌంట్ చేసిన ప్రతి సభ్యుడిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుత్తి టౌన్‌బ్యాంకు చైర్మన్ జిలాన్‌బాషా, అనంతపురం టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు మురళీధర్, టౌన్ బ్యాంకు ఇన్‌చార్జ రోషిన్జమీర్, మేనేజర్ రమణమ్మ పాల్గొన్నారు.

# మా యాడికి పంచాయ(యి)తీని తేల్చండి..!



జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రమిస్తున్న సర్పంచి అనురాధ

**యాడికి(తాడిపత్రి), ఆగస్టు 14, ప్రభాతవార్త:**
యాడికి పంచాయతీకి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగమయ్యాయనివార్తలు వస్తున్న నేపథ్యంలో వాస్తవాలు వెలికితీసేలా విచారణ జరపమని యాడికి పంచాయతీ సర్పంచి అనురాధ జిల్లా పంచాయతీఅధికారి నాగరాజు నాయుడికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఆమె భర్త శ్రీరాములుతో కలిసి డీపీవోతో పలు విషయాలువిన్నవించారు. ఈ నిధుల దుర్వినియోగంపై యాడికి మండల సీపీఐ నాయకులు జిల్లా జీపీఆర్ఎస్ లో ఫిర్యాదు చేయడంతో పాటు పలు వార్తా పత్రికల్లో కథనాలు రావడంతో మేము కూడా సమగ్ర విచారణ కోరుతున్నామని వారు డీపీవోతో పేర్కొన్నారు. తన ప్రమేయంలేకుండా పంచాయతీనిధుల ఖర్చులో చోటుచేసుకున్న అవకతవకలపైనా, నిధుల దుర్వినియోగంపైనా పారదర్శక విచారణ జరిపిబాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డీపీవోను కోరారు. క్షేత్రస్థాయిలో జరిగిన పనులను, నిధుల ఖర్చును, అధికారులు,సిబ్బంది పాత్రను పరిశీలించి సాధ్యమైంత త్వరగా వాస్తవాలను వెలికితీయవలసిందిగా ఆమె డీపీవోను అభ్యర్థించారు. ప్రత్యేక విచారణాధికారినినియమించి వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేయాలని, మా యాడికి పంచాయతీ నిర్వహణను గాడితప్పకుండా చూసుకోవడంలో తనకుసహకరించాలని ఆమె డీపీవోకు విన్నవించారు. దీనికి డీపీవో సానుకూలంగా స్పందించి స్వాతంత్ర్య దినోత్సవం, కృష్ణాష్టమి, ఆదివారం వంటివరుస సెలవుల కారణంగా సోమవారం నుంచి విచారణ ప్రారంభించేలా చూస్తామని పేర్కొన్నట్లు సర్పంచి అనురాధ తెలిపారు. తాము డీపీవోనుకలవడానికి వెళ్లిన విషయం తెలుసుకున్న పూర్వ ఈవో అశ్వర్థ నాయుడు కూడా డీపీవో వద్దకు వచ్చి, తామిచ్చిన వినతి పత్రంలో సంతకం చేసివిచారణ కోరడంలో తాను కూడా ముందున్నట్లు తెలిపారని సర్పంచి వరించారు.


## మెడికల్ స్టోర్‌ను ప్రారంభించిన జె.సి



మెడికల్ స్టోర్ నిర్వాహకులతో మాట్లాడుతున్న జె.సి

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త**
పట్టణంలోని సిబి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తేజ మెడికల్స్, సర్జికల్స్ స్టోర్‌ను గురువారం మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన మందులు అందచేయాలని ఆయన నిర్వాహకులకు తెలియచేశారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన రమేష్‌రెడ్డి



వధూవరులతో రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త**
తాడిపత్రి పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్, బివికెఆర్ కళ్యాణమండపంలో గురువారం జరిగిన వివాహాలతో పాటు వైసిపి యువనాయకుడు ప్రణయ్‌రెడ్డి వివాహవేడుకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## జ్వరంతో బాధపడుతూ విద్యార్థిని మృతి




మృతి చెందిన విద్యార్థిని చైత్ర (ఫైల్‌ఫోటో)

**యాడికి, ఆగస్టు 14 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని విజన్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న వి.చైత్ర అనే విద్యార్థిని జ్వరంతో భాదపడుతూ బుధవారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. లక్ష్మి, జయరాముడు దంపతులకు నలుగురు సంతానం కాగా వీరిలో చైత్ర పెద్ద కూతురు. విద్యార్థుని మృతి పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ సిబ్బంది సంతాపం తెలిపారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నోటుపుస్తకాల పంపిణీ

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త**
తాడిపత్రి పట్టణ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గురువారం నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి అధ్యక్షత వహించగా, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కిషోర్ ముఖ్యఅతిథిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత సామాజిక సేవా భావాలను పెంపొందించుకోవాలని, కేవలం డబ్బు ఇవ్వడమే కాదు సమయము, శ్రమ, జ్ఞానము, ప్రేమ పంచడం కూడా సేవలో భాగమేనని, సేవాభావం వల్ల యువతలో నాయకత్వం నైపుణ్యము, సమస్యలను ఎదుర్కొనే ధైర్యం వస్తుందని తెలియచేశారు. అనంతరం విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యవర్గ సభ్యులు జోసఫ్‌రెడ్డి, మద్దిలేటి, షాకీర్, మురుగన్ బాలసుబ్రమణ్యం, రమేష్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన దృశ్యం

## కడప జడ్పీటిసి ఉప ఎన్నికల్లో టిడిపి విజయం

- సంబరాల్లో తెలుగు తమ్ముళ్లు



హర్షం వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 14, ప్రభాతవార్త :**
కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం పట్ల మండల వ్యాప్తంగా తెలుగుతమ్ముళ్లు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో, కొండకమర్ల ప్రధాన కూడలిలలో బాణా సంచాపేల్చి, కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... జగన్ ఇలాఖాలో జడ్పీటిసి ఫలితాలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చినీయాంశంగా మారాయన్నారు. 30 ఏళ్ల తరువాత ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని సంబరపడ్డారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనకు ప్రజలు జై కొట్టారన్నారు. ప్రజలు సంక్షేమం కాకుండా అభివృద్ధి, శాంతి, సుస్థిర పాలనను కోరుకుంటున్నారని ఈ ఎన్నికల ఫలితాలు రుజువుచేశాయన్నారు. భవిష్యత్తులో వైసిపి కనుమరుగవడం ఖాయం అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసి జగన్‌కు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, ఓడిసి, అల్లాపల్లి సింగిల్ విండో అధ్యక్షులు మహబూబ్ బాష, శివారెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం, మస్తానమ్మ, సురేష్, ప్రవీణాగోపినాథ్‌రెడ్డి, హిందూపురం పార్లమెంట్ రైతు మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహ్మద్, నియోజకవర్గ బీసి సెల్ కార్యదర్శి ఇడగుట్ట ఆంజనేయులు, ఎస్సీ సెల్ కార్యాదర్శి గంగాద్రి, యూనిట్ కన్వీనర్ దండగల చన్నకేశవులు, బాలక్రిష్ణారెడ్డి, సంగాల శ్రీనివాసులు, ఇర్షాద్, ఐటిడిపి షానవాజ్, జయచంద్రారెడ్డి, మాజీ ఎంపీటిసి కీరేనా యక్, ఎఫ్‌ఏ రామాంజినేయులు, కేశవ, సి సురేష్, గండికోట భాస్కర్, డీజే రమణ, హైదర్‌వలి, ఇమ్రాన్, నరసింహులు, అహ్మద్‌వలి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ దస్త్రాలు స్వాధీనం



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో వీర్రాజు

**యాడికి(తాడిపత్రి), ఆగస్టు 14, ప్రభాతవార్త:**

వార్త ప్రభావం

యాడికి పంచాయతీకి సంబంధించిన దస్త్రాలను ఎట్టకేలకు గురువారం అధికారులుస్వాధీనం చేసుకున్నారు. యాడికి పంచాయతీ నిధుల గోల్‌మాల్‌పై 'ప్రభాతవార్త'లో జులై 26న 'నిఘా నిద్రపోతోంది..దగా రాజ్యమేలుతోంది'అనే శీర్షికన, ఈ నెల 7న 'పంచాయ(యి)తీ యాడికి పోతోంది' అనే శీర్షికన, గురువారం 'నిధులు మింగారు..గుటకలేస్తున్నారు' అనేశీర్షికన వరుస కథనాలు వెలువడటంతో ఎట్టకేలకు జిల్లా పంచాయతీ అధికారులు స్పందించారు. డీఎల్‌పీవో విజయలక్ష్మి ఆదేశాల మేరకుఎంపీడీవో వీర్రాజు, ఈఓఆర్డీ శశికళ, సర్పంచి అనురాధ, పూర్వ ఈవో అశ్వర్థనాయుడులు స్థానిక పంచాయతీ కార్యాలయానికి వచ్చిలక్ష్మేంద్ర ఆధీనంలో ఉన్న దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని పరిశీలించే క్రమంలో కొన్ని ప్రాథమిక వివరాలను ఆరా తీశారు.స్థానిక సీపీఐ నాయకులు జిల్లా స్థాయి పీజీఆర్ఎస్‌లో కూడా ఫిర్యాదు చేసి ఉండటంతో స్వాధీనం చేసుకున్న దస్త్రాలను విచారణాధికారులకుఅందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. పంచాయతీ నిధుల దుర్వినియోగంపై నిజా నిజాల నిగ్గు తేల్చుడానికి ప్రత్యేక అధికారినినియమించినట్లు అధికారులు చెప్పారు.

## సీనియర్ వైకాపా కార్యకర్త మృతి - నివాళులర్పించిన నాయకులు



పార్థివదేహానికి పూలమాల వేస్తున్న సంజీవరాయుడు

**యాడికి, ఆగస్టు 14 ప్రభాతవార్త**
మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామ పంచాయతీ 3వ వార్డు సభ్యుడు పుట్లూరు లక్ష్మిరెడ్డి తండ్రి వెంకటనారాయణరెడ్డి గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల వైకాపా కన్వీనర్ తూట్రాళ్లపల్లి సర్పంచు సంజీవరాయుడు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో వైకాపా కార్యకర్తలు వున్నారు.

## ద లోటస్ స్కూల్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణుని వేషదారణలో చిన్నారులు

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త**
తాడిపత్రి పట్టణంలోని టైలర్స్‌కాలనీలో వున్న "ద లోటస్ ఇంటర్‌నేషనల్ స్కూల్"లో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రవీణ, అడ్మినిస్ట్రేటీవ్ డైరెక్టర్ బాలు, అకడమిక్ డైరెక్టర్ సురేష్‌లు పాల్గొని శ్రీకృష్ణాష్టమి యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషదారణలో అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం పిల్లలు ఆటపాటలతో సందడి చేశారు. అదేవిధంగా చిన్నారుల చేత ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష, స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు ప్రాంగణంలో పార్కింగ్ స్లాట్లు నిర్మించాలంటూ న్యాయవాదుల నిరసన



జిల్లా కోర్టులో వాహనాల పార్కింగ్ నిర్మించాలని నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

**బళ్లారి,ఆగస్టు 14(ప్రభాతవార్త):**
బళ్లారి నగరంలో సుమారు రూ.140 కోట్లతో జిల్లా కోర్టు భవన సముదాయాన్ని నిర్మించారు. న్యాయవాదుల హాలును కూడా నిర్మించారు. అయితే జిల్లా కోర్టు ప్రాంగణంలో ద్విచక్ర వాహనాలు, కార్ల పార్కింగ్ సౌకర్యం లేదు అన్ని వాహనాలను బహిరంగ ప్రదేశంలో నిలిపే పరిస్థితి నెలకొన్నదని వెంటనే కోర్టుప్రాంగణంలో వాహనాల పార్కింగ్‌స్లాట్లు నిర్మించాలని పలువురు న్యాయవాదులు ధర్నాలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాదుల, ప్రజలకు అనుకూలమైన విధంగా వాహనాల పార్కింగ్ వ్యవస్థను కల్పించాలన్నారు. ద్విచక్రవాహనాలకు, కార్లకు ప్రత్యేకించి పార్కింగ్ ప్లాట్లు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రభుత్వ న్యాయవాది జయరాం మాట్లాడుతూ, నగరంలో అన్ని వసతులతో కూడిన ఆధునికమైన జిల్లా కోర్టు కాంప్లెక్స్ నిర్మించారు. అయితే అందుకు అనుగుణంగా పార్కింగ్ వ్యవస్థ లేకపోవడంతో వాహనాలు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయాల్సి వస్తున్నదని దీంతో సార్వజనుకులకు ఇబ్బంది కలుగుతున్నదన్నారు.వేసవిలో బళ్లారిలో ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి, వేడి కారణంగా వాహనాలు వేడెక్కే ప్రమాదం ఉన్నందున తక్షణమే షెడ్లతో కూడిన పార్కింగ్ వ్యవస్థను కల్పించాలని చెప్పారు.సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. నిరసన స్థలానికి చేరుకున్న జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రామ్ బ్రహ్మ మాట్లాడుతూ, వాహనాల పార్కింగ్ విషయంలో అధికారులతో ఇప్పటికే చర్చలు జరిపాము. వారు త్వరలో నిర్మిస్తామని హామీ ఇచ్చారని నిరసనను ఉపసంహరించు కోవాలని చెప్పడంతో న్యాయవాదులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా చేళ్ళ గుర్కికృష్ణ, కెంచప్ప కరూర్, సీకెహాల్ మారన్న, ఇస్మాయిల్, చంద్రశేఖర్, హనుమంతరెడ్డి, రఘు అనేక మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జె.సి



నూతన వధూవరులతో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త**
శ్రీకాకుళం జిల్లా సింగుపురం గ్రామంలో గురువారం జరిగిన తన వ్యక్తిగత సహాయకుడు కుమార్‌వివాహానికి తాడిపత్రి ఎమ్మెల్యేజె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్య అతిథిగాహాజరై నూతనవధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఎమ్మెల్యేవెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## విందులో పాల్గొన్న మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాష



మాజీ ఉపముఖ్యమంత్రిని సన్మానించిన ఫయాజ్‌బాష

**తాడిపత్రిటౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త**
తాడిపత్రి పట్టణంలోని వైసిపి రాష్ట్ర నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాషను ఆయన స్వగృహంలో రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్‌బాష గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫయాజ్‌బాషా ఇచ్చిన విందులో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను జయప్రదం చేయండి

ఆలయ అధ్యక్షులు దాదం శివారెడ్డి.



గోడపత్రికలను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు.

**నల్లచెరువు ఆగస్టు: 14 ప్రభాతవార్త.**
నల్లచెరువు మండల కేంద్రంలోని కే. పూలకుంట రోడ్డు లో వెలిసిన శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు 1682025 నాడు శనివారం శ్రీకృష్ణ భగవానుల వారి జన్మాష్టమి వేడుకలను జరుగునని ఆలయ అధ్యక్షులు దాదెం శివారెడ్డి గురువారం పత్రికా ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పురోహితులు సుబ్రమణ్య స్వామి సురేష్ స్వామి వారి సేవలో ఉదయం 6. గంటలకు శ్రీకృష్ణ భగవానునికి అభిషేకాలు అష్టోత్తర పూజ మంగళహారతి నిర్వహించి ప్రత్యేక పుష్పాలతో స్వామివారి అలంకరించి భక్తులకు శ్రీకృష్ణ భగవానుని పవిత్ర దర్శనమునకు . గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుండి తరలి రావాలని స్వామివారి ని దర్శించుకుని స్మరించుకొని కృపకు పాత్రులు కావాలని తెలిపారు కార్యక్రమంలో బూచిపల్లి నరసింహారెడ్డి. జి వెంకటరమణ. కొండప్ప. డీ.వీ నాగార్జున. పాల్గొన్నారు

## నగారాభివృద్ధి స్టేజ్4 పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయండి...

ప్రగతి పరిశీలన సభలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి రహీం ఖాన్



జిల్లా పట్టణ, స్థానిక సంస్థల ప్రగతి పరిశీలన సభలో పాల్గొని మాట్లాడుతున్న మంత్రి రహీం ఖాన్

**బళ్లారి, ఆగస్టు 14 (ప్రభాతవార్త):**
జిల్లాలోని పట్టణ మరియు స్థానిక సంస్థల పరిధిలోని పట్టణాభివృద్ధి దశ4లో చేపట్టిన వివిధ పెండింగ్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ పరిపాలన మరియు హజ్ మంత్రి రహీమ్ ఖాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కొత్త జిల్లా పరిపాలన భవనంలోని ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థల అధికారుల ప్రగతి సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లాలోని పట్టణాభివృద్ధి పథకం 4వ దశలో వివిధ పనులకు రూ. 68 కోట్లు విడుదలయ్యాయి, అందులో రూ. 31 కోట్లు ఖర్చు అయ్యాయి. ఇంకా పూర్తి కాని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని నాణ్యమైన పనులు నిర్వహించాలని ఖచ్చితంగా ఆదేశించాలి. ఈ విషయంలో అధికారులు కాంట్రాక్టర్లకు తగిన ఆదేశాలు ఇవ్వాలని ఆయన అన్నారు. అర్బన్ అప్‌గ్రేడేషన్ ఫేజ్4లో మంజూరు చేయబడిన 104 పనులలో 38 పనులు పూర్తయ్యాయి మరియు 45 పనులు పురోగతిలో ఉన్నాయి. వీటిలో 32 వ్యక్తిగత పనులకు మరియు 02 సహకార పనులకు నిధుల విడుదలకు ప్రతిపాదనలు సమర్పించబడ్డాయి. ఇంకా ప్రారంభించాల్సిన 22 పనులలో 04 పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నాయని జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ సెల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. అబ్దుల్ రెహమాన్ తెలిపారు. దీనికి స్పందించిన మంత్రి రహీమ్ ఖాన్, నిధుల ప్రతిపాదన సమర్పించినప్పుడు, పెండింగ్ పనులను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అన్ని పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని అన్నారు. గ్రాంట్ల విడుదల కోసం కాంట్రాక్టర్లను కార్యాలయానికి లాగకూడదు. సంబంధిత ఇంజనీర్ల సమావేశం నిర్వహించి తగిన నివేదికను సమర్పించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలోని వివిధ ఆస్తుల పన్ను డబ్బును నిర్దేశించిన లక్ష్యం మేరకు వసూలు చేసి పురోగతి సాధించాలన్నారు. జిల్లాలో వివిధ మున్సిపాలిటీలు, పురసభలు, పట్టణ పంచాయతీల అభివృద్ధి పరిశీలన జరిపిన మంత్రి పౌరులకు మౌలిక సౌలభ్యాలు కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎక్కడా తాగునీటికి, పరిశుభ్రతకు లోటు లేకుండా చూడాలని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలి వ్యవస్థ మెరుగుపరిచే దిశలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది శ్రమించాలని సూచించారు. సభలో జిల్లా ధికారి ప్రశాంత్ కుమార్ మిశ్రా, ఏ డీసీ మహమ్మద్ జుబేర, ఉప అటవీ సంరక్షణ అధికారి కేఎన్ బసవరాజ్, మంత్రి ఆప్త కార్యదర్శి మురళీధర్ వివిధ మునిసిపాలిటీల కు చెందిన ఇంజనీర్లు, అధికారులు, కమిషనర్లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

04ATP14_04ATP14.qxd 15-08-2025 AM 12:08 Page 1



# పులివెందుల విజయం..ప్రజాస్వామ్య విజయం

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ (ఫైల్‌ఫోటో)

శింగనమల, ఆగస్టు 14 ప్రభాతవార్త

పులివెందుల మండలం జడ్పిటిసి విజయం ప్రజాస్వామ్య విజయంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ గత వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని తొక్కి పులివెందులలో నియంత పాలన చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రజాస్వామ్య బద్ధ ంగా ప్రజలు స్వేచ్ఛగా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునా యుడు పరిపాలన అందిస్తున్నారన్నారు. 30 సంవత్సరాల తర్వాత స్వేచ్ఛగా ఓటు వేసిన తర్వాత చాలా సంతోషం వ్యక్తం చేస్తు న్నారు. ఎన్నడూ లేని విధంగా జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి కైవసం చేసుకో వడంతో నూతన తరానికి కొత్త అడుగులు పడుతున్నాయన్నారు. పులివె ందుల నియోజక వర్గంలో వైఎస్ ఆర్‌సిపి పార్టీ పని అయిపోయిందని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే వైసిపి నేతలు జీర్ణించుకోలేక పోతున్నారని, రాష్ట్రం అభివృద్ధి దిశలో అడుగులు వేసే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావ ణిశ్రీ తెలియజేశారు. పులవెందుల రూరల్ జడ్పిటి సిగా ఎన్నికైన మారెడ్డి లతా రెడ్డికి అభినందనలు తెలిపారు. పులివెందుల జడ ్పటిసి ఎన్నికలకు కృషి చేసిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# కదిరిలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ విజయవంతం

## - వందలాది ట్రాక్టర్లతో 3 కిలోమీటర్లు సాగిన భారీ ర్యాలీ - రైతుల సంక్షేమమే బాబు లక్ష్యం - జగన్ నీ చెత్త పాలనను ప్రజలు చీకొట్టి కూటమికి పట్టం కట్టారు - బహిరంగ సభలో ఎమ్మెల్యే కందికుంట



ట్రాక్టర్ నడుపుతూ రైతులకు ఉత్సాహం నింపుతున్న ఎమ్మెల్యే కందికుంట



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఆగస్టు 14 ప్రభాతవార్త

రైతన్నలకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసిన సందర్భ ంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కదిరి పట్టణంలో గురువారం ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో వందలాది ట్రాక్టర్లతో నిర్వహించిన ర్యాలీ విజయవంతమైంది. ఈ ర్యాలీ మదనపల్లి రోడ్డులోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు మూడు కిలోమీటర్ల మేర వందలాది ట్రాక్ట ర్లతో సాగింది. అనంతరం అంబేద్కర్ కూడలిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. కూటమి ప్రభు త్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీ భవ పథకాన్ని అమలు చేసి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో కలిపి ఏడాదికి రైతుకు రూ.20వేలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మొదటి విడతగా కేంద్ర ప్రభుత్వ సహాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు కలిపి మొత్తం 7వేలు రైతుల ఖాతాల్లో జమా చేసింద న్నారు. ఇందుకు సంఘీభావంగా నియోజక వర్గంలోని రైతులు, కూ టమి నాయకులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించామన్నారు. అన్నదాత సుఖీభవ అనే పథకం కాదని చంద్రబాబు మనస్సులో రైతాంగం పట్ల ఉన్న ప్రేమ అంకిత భావం అన్నారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తు న్నది ఒక్క చంద్రబాబు మాత్రమే అన్నారు. గత జగన్ పాలనలో రైతులకు ఏ మాత్రం సూక్ష్మ సేద్య పరికరాలు కాని, డ్రిప్పు, స్ప్రింక్లర్లు కానీ ఇవ్వలేద న్నారు. టిడిపిప్రభుత్వ హయాంలో రైతులకు పెద్ద పీట వేశామన్నారు. ఎడాది ప్రాంతంగా ఉన్న ఉమ్మడి అనంతపురం జిల్లాకు నదీ జలాల కలను సాకారం చేశారన్నారు. దివంగత నేత మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్ హంద్రీ నీవాకు రూపకల్పన చేస్తే హంద్రీనీవా కాలువను పూర్తి చేసి కృష్ణ జలాలను ఈ ర్షఅంతానికి తీసుకొచ్చిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుదే అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ హంద్రీనీవా కాలు వను వెడల్పు చేసేందుకు రూ.2వేల కోట్లు కేటాయించారన్నారు. బాబు ముఖ్య మంత్రికాగానే జగన్ హయాంలో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారని, చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఏ విధంగా అమలు చేస్తారు, చూస్తామని చెప్పారన్నారు. ప్రజలు సూపర్ సిక్స్ పథకాల ను చూసి కూటమి ప్రభుత్వానికి ఓటు వేయలే దని, గతంలో జగన్ చెత్త పాలనను ప్రజలు చీకొట్టి కూటమికి అధికారాన్ని కట్టబెట్టారన్నారు. ఈ విష యాన్ని జగన్ గుర్తుంచుకోవాలని ఎమ్మెమల్యే హితవు పలికారు. ఎప్పటికీ చరగని ముద్రతో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు జగన్ ఆయన సతీమణి వైఎస్.భారతి ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అందరికీ అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక జగన్ ఆ హామీని అమలు చేయలేదన్నారు. ముఖ్య మంత్రి చంద్రబా బునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు చదువ్రుతుంటే అందరికీ ఒక్కొక్కరికి రూ.15వేలు ఇస్తామన్నారు, ఇచ్చిన మాటకు కట్టుబడి వారి ఖాతాల్లోకి జమా చేశారనా న్నరు. ఒకవైపు కరువుకు నిలయమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో హంద్రీనీ వా లైనింగ్ పనులను పూర్తి చేస్తూ మరో వైపురాజధానిలో అమరావతి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నారన్నారు. గత పాలనలో ఆంధ్రప్రదేశ్ లోపరిశ్రమలు పెట్టేందుకు ఎవరూ ముందుకు వచ్చేవారు కాదని, అమర్‌రాజా లాంటి పరిశ్రమలు కూడా తరలిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు బాబు పాలనను చూసి రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని, దీంతో నిరుద్యోగులకు ఉపాధి దొరక డంతోపాటు వలసలు కూడా నివారించ వచ్చన్నారు. రైతులతో అన్నదాత సుఖీభవ విజ యోత్సవ ర్యాలీ పైసలిస్తే రాలేదని, కేవలం చంద్రబాబు సుపరిపాలన చూసి టిడిపిపై ఉన్న ప్రేమ కేంద్రంలో మోదీ అందిస్తున్న సహకారం, పవన్ కళ్యా ణ్ పోరాట పటిమకు స్ఫూర్తిగా ఇంత పెద్ద ఎత్తున రైతులు తరలి వచ్చారని ఈ విషయాన్ని జగన్ గుర్తుంచు కోవాలన్నారు. కార్యక్రమంలో బిజె పి మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారధి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహాఖ కార్యదర ఇశ పాల వల పవన్‌కుమార్‌రెడ్డి, మున్సి పల్ చైర్‌పర్స న్ దిల్షాదున్నీసా బాహుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయ కులు రాజశేఖర్‌బాబు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఊరి బయట సరే..ఊళ్లలో పట్టించుకోరే..!

## ః పేరుకే జాతీయం..నడకే దయనీయం..!



రాయలచెరువులో జాతీయ రహదారి అంచుల దుస్థితి



రోడ్డుపై వాహనాలు ..పక్కన పార్కింగ్ మధ్య లో నడిచేదెలా..?



గ్రామాల బయట రహదారి పక్కన శుభ్రం చేస్తున్న దృశ్యం



జాతీయ రహదారి పక్కన స్వచ్ఛత పాటిస్తున్న దృశ్యం

తాడిపత్రి, ఆగస్టు 14, ప్రభాతవార్త

తాడిపత్రి–గుత్తి మధ్యన ఉన్న జాతీయ రహదారి నిర్వహణ పరిస్థితి కొంచెం ఇష్టం..కొంచెం కష్టం అన్న చందంగా మారింది. దాదాపు 50 కి.మీ. దూరమున్న ఈ పట్టణాల మధ్య గ్రామీణ ప్రజల పరిస్థితి దయనీయంగా మారింది. ముఖ్యంగా గ్రామం మధ్యలో జాతీయ రహదారి వెళుతున్న రాయలచెరువులో జనం అవస్థలు వర్ణనాతీతం. చుక్కలూరు, ఇగుడూరు, జక్కలచెరువు తదితర గ్రామాల్లో కాలి మార్గాని(ఫుట్‌ఫాత్)కి ఇబ్బంది లేకుం డా చర్యలు తీసుకోవడంతో ఆయా గ్రామాల ప్రజలకు చాలా వరకు కాలి నడకకు ఇబ్బందులు లేవు. కానీ జన సంచారం, వాహనాల రద్దీ ఎక్కు వగా ఉండే జాతీయ రహదారి చివరన ఉన్న కాలి మార్గం వాహ నాల పార్కింగ్‌తోనూ, ముందుకు కదలని వర్షపునీటి తోనూ నిండిపోవడంతో పరిస్థితి దయనీంగా మారింది. భారీ వాహనాలు, లారీల రవాణా ఎక్కువగా ఉండటంతో రోడ్డు చివరన వెళుతున్నప్పుడు వాహనాలు జనంపై వర్షపు నీటిని చిమ్ముతున్నాయి. దీనికి తోడు మరింత పక్కకు వెళదామంటే రోడ్డు పక్కనే వాహనాల పార్కింగ్ నరకాన్ని చూపిస్తోంది. చందన గేటు వద్ద నుంచి పెట్రో ల్ బం కుల వరకు జాతీయ రహదారికి ఇరువైపులా వర్షపు నీరు ముందుకు కదలని దుస్థితి నెలకొనడంతో ద్విచక్ర వాహనాలు, కాలి మార్గాన వెళ్లే జనం ప్రత్యక్ష నరకాన్ని చూడాల్సి వస్తోంది. పేరుకే జాతీయ రహదారి ..తమ నడక మాత్రం దయనీయంగా మారిందని జనం గగ్గోలు పెడుతున్నారు. ఈ రహదారి వెంట గ్రామాల బయట చేపడుతున్న శుభ్రతా చర్యలు గ్రామాల్లో కూడా చేపడితే అటు పార్కింగ్‌కు, ఇటు కాలి నడకకు మార్గం సుగమం చేసినట్లవు తుందని వేలాది జనం పేర్కొంటున్నారు. ఈ జాతీయ రహదారి నిర్వహణకు ఏటా రూ. లక్షలు వెచ్చిస్తున్న జాతీయ రహదారి భద్రత అధికా రులు జాతీ య రహదారి పక్కని గ్రామాల్లో స్థానిక జనం ఎదుర్కొంటున్న కాలిమార్గం సమస్యపై దృష్టి సారించాలని రాయల చెరువు, తొండపాడు, కొత్తపేట తదితర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



రహదారి భద్రతకు, కాలి మార్గానికి ఇబ్బందిగా మారిన వర్షపునీరు

# శ్రీ శక్తి పథకం ప్రారంభానికి 'ఆర్టీసి' సర్వం సిద్ధం

**( మొదటి పేజీ తరువాయి )** శివనారాయణ శర్మలు హాజరౌతున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో హామి ఇచ్చిన మేరకు ఈ పథకాన్ని ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ శక్తి పథకం పేరుతో మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడానికి చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. మహిళలు ఏదేని ప్రభుత్వ గుర్తింపు పొందిన అంటే ఆధార్, ఓటరు, రేషన్ కార్డు (స్మార్ట్ కార్డు)లను చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ శ్రీ శక్తి పథకంను లాంఛనంగా ప్రారం భించడానికి అనంతపురం ఆర్టీసి బస్టాండు ఆవరణంను సర్వాంగ సుందరంగా ఆర్టీసి అధికా రులు తీర్చిదిద్దారు. మహి ళలు ప్రయాణం చేయడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుం డా జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇన్‌చార్జ్ ఆర్‌ఎం శ్రీ లక్ష్మి పేర్కొన్నారు.





ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు బస్సుల్లో మాత్రమే ఉచిత ప్రయాణం

# కన్న పేగు కదిలించినా...చలించని చెన్నప్ప..!!

**( మొదటి పేజీ తరువాయి )** దినోత్సవం సందర్భంగా ఆయన త్యాగం, స్ఫూర్తిదాయకమైన జీవితం గురించి ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం...సాలప్ప, అంకమ్మ దంపతులకు 1910లో బత్తలపల్లి మండలం అప్పరాచెరువు గ్రామంలో జన్మించారు చెన్నప్ప. ప్రాథమిక విద్య వరకు చదువుకున్న ఆయన మహాత్మాగాంధీ స్వాతంత్ర శంఖారావానికి ఆకర్షితుడై ఆయన అడుగుజాడల్లో నడిచారు. గ్రామంలో నిర్బంధమున్న రోజుల్లో కూడా ఖద్దరు చొక్కా ధరించి చెన్నప్ప చేసిన స్వాతంత్ర ఉపన్యాసానికి గ్రామస్తులు ముగ్ధులయ్యారు. కుల వివక్ష తాండవిస్తున్నా లెక్కచేయకుండా రాష్ట్ర, జాతీయ నాయకులతో కలిసి ప్రత్యక్ష ఉద్యమాల్లో పాల్గొన్నారు. దళిత జాతి హక్కులకై అలుపెరుగని పోరాటం చేశాడు. ప్రధానంగా దళితుల ఆలయ ప్రవేశాలతో పాటు, అంటరానితనం నిర్మూలన కోసం ఉద్యమించారు. ఉద్యమ స్ఫూర్తిని మారుమూల గ్రామాలకు సైతం తీసుకెళ్లి ఆదర్శంగా నిలి చారు. స్వాతంత్రోద్యమానంతరం ఆయనకు ప్రభుత్వం 10 ఎకరాల పొలం ఇచ్చింది. వినోబాభావే భూదాన ఉద్యమానికి 2 ఎకరాలను దానం చేశారు.



అప్పరాచెరువు చెన్నప్ప (ఫైల్‌ఫోటో)



చెన్నప్పకు అందచేసిన తామ్రపత్రం

**తామ్రపత్రంతో సత్కారం :** చెన్నప్ప సేవలను మెచ్చిన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 1972లో తామ్రపత్రంతో సత్కరించారు. 1973లో ముఖ్య మంత్రి జలగం వెంగళరావు మరో అవార్డుతో సత్కరించారు. అలాగే రాష్ట్ర హరిజన మహాసభలో బాబు జగ్జీవన్ సైతం ఆయనను సన్మానించి మెచ్చుకున్నారు. లెదర్ బోర్డ్, జిల్లా పరిషత్ మెంబర్‌గా పనిచేశారు. గ్రామ గ్రామాన ఆదర్శం నింపిన ఆయన 1985 ఆగస్టు 5న తుదిశ్వాస విడిచారు.

# దమ్ముంటే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్..!

## - పార్టీ అనుమతితో ఇద్దరం బరిలోకి దిగుదాం.. - నోరు అదుపులో పెట్టుకో ఎమ్మెమల్యే దగ్గుపాటి - పార్టీని భ్రష్టు పట్టించావ్ - ఆరోపణలపై చర్చకు సిద్ధం - అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఫైర్



మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్తబ్యూరో

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్‌పై అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీని భ్రష్టు పట్టించావని, పార్టీ కార్యకర్తలను ఫోన్లు చేసి బెదిరించాడని, నాపై అసత్య ప్రచారం చేస్తావా అంటూ టిడిపి నేత, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, తెలుగుదేశం పార్టీకి చెందిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. గురువారం అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరిపై వివిధ ఆరోపణలు చేశారు. సొసైటీ ఆస్తులను కాజేశారని, తాళిబొట్లు తెంచారని, అనంతపురం నగరంలో తనకు చెడ్డపేరు వచ్చే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాడని తదితర ఆరోపణలు తీవ్ర స్థాయిలో చేశాడు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి టిడిపి నేత, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి కూడా తనదైన శైలిలో స్పందించారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, ఇలాగే వ్యవహరిస్తే, అసత్య ప్రచారాన్ని కొనసాగిస్తే నేను కూడా తగిన రీతిలో స్పందించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ పార్టీని భ్రష్టు పట్టించాడని, అనంతపురం ఎమ్మెల్యే వ్యవహార శైలి వల్ల జిల్లాలో ఇతర నియోజకవర్గాల్లో చెడ్డపేరు వస్తోందని, ఆయన ఆరోపించారు.

టిడిపి నాయకుడు రహంతుల్లా మరణానికి కారణం నేనం టావా..ఎందరో తాళి బొట్లు తెంచానంటావా..సొసైటీ స్థలాలను ఆక్రమి ంచావంటావా, ఏం మాట్లాడుతున్నావంటూ ప్రభాకర్‌చౌదరి తీవ్రస్థాయిలో ఎమ్మెల్యేను ప్రశ్నించారు. నీ చిట్టా అంతా నా వద్ద ఉంది, అయినా మౌనంగానే ఉన్నాను. రాష్ట్రంలో మన ప్రభుత్వం అధికారంలో ఉంది చెడ్డపేరు వస్తుందని చిట్టాను విప్పలేదన్నారు. రా మాట్లా డుకుం దాంరా దగ్గుపాటి ఎక్కడైనా చర్చకు సిద్ధం. దమ్ముధైర ్యం ఉందా అం టూ ఆయన నిలదీశారు. అనంతపురంలో ఒక హత్య జరిగితే నేనే చేయించానని చెప్పండంటూ బాధితులపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఒత్తిడి తీసుకొచ్చారన్నార. అనంత పురం నగరంలో టిడిపి కార్యకర్తలకు ఫోన్లు చేసి బెదిరిం చింది వాస్తవం కాదా ఆయన నిలదీశారు. కార్యకర్త లను, జర్నలి స్టులను బెదిరిస్తావంటూ నిలదీ శారు. ఎన్నికల్లో హైజాక్ చేసి చివరి నిమిషంలో టికెట్టు తెచ్చుకు న్నాడని, పార్టీ క్రమశిక్షణకు బా ధ్యుడై, పార్టీ జాతీయ కార్యదర్శిగా ఉన ్న నేను పార్టీ ఆదేశాల మేరకు సీఎంగా చంద్రబాబునాయుడును చూడాలన్న ఉద్దేశ్యంతో పార్టీ గెలుపుకోసం కృషి చేశాను, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఎన్నికల సమయంలో తిరిగి పార్టీకోసం శ్రమించాను, 20 ఏళ్లుగా అనంతపురం నగరంలో పార్టీ కోసం శ్రమిస్తూ వస్తే ఇప్పుడు నాపై నింధలు వేస్తావాదమ్ముధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్.. ఎన్నికల్లో పార్టీ అనుమతి తీసుకుని ఇద్దరం పోటీ చేద్దాం, ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తాయో చూద్దాం, ఈ ఛాలెంజ్‌కి సిద్ధమా అంటూ ప్రభాకర్‌చౌదరి తనదైన శైలిలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్‌ను డిమాండ్ చేశారు.

# 'ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్' శకటం

## -గణతంత్ర వేడుకల్లో ప్రదర్శించడానికి వినూత్న ప్రయోగం -పరిశీలించిన నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి





శకటం తయారీని పరిశీలిస్తున్న కమిషనర్ బాలస్వామి,తదితరులు

అనంతపురం ఆగస్టు 14 ప్రభాతవార్త

'ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్' పేరుతో శుక్రవారం నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వినూత్నంగా ప్రదర్శించగానికి నగరపాలక సంస్థ శకటాన్ని రూపొందిస్తోంది. ఈ శకటం తయారీ ఏర్పాట్లను కమిషనర్ బాలస్వామి గురువారం పరిశీలించాడు. దేశంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధన (2016) అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా వినూత్న రీతిలో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ పేరుతో నగరపాలక సంస్థ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ప్రదర్శించి ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేదిద్దాం.. అనే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి అధికారయంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా పానీపూరి బండి, టీ స్టాల్, కూరగాయల అంగడి, విస్తర్ల తయారీ , చీరలతో తయారు చేసిన సంచులు వంటివాటితో గణతంత్ర వేడుకలో ప్రత్యక్షంగా ఏర్పాటు చేసి ప్రదర్శన చేయనున్నారు. అలాగే వేడుకలో రెండు నిమిషాలు వ్యవధితో కూడిన డిజిటల్ ఆడియో, వీడియోను డిజిటల్ స్క్రీన్‌పై ప్రదర్శించడానికి చర్యలు తీసుకున్నారు. ఈ వీడియోలో జిల్లా కలెక్టర్ (ఎఫ్‌ఏసి) శివ నారా యణ శర్మ, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపి అంబికా లక్ష్మినారా యణ ఇతర స్వచ్ఛంధ సం స్థలతో కూడిన ఈ వీడియోలో ప్రసంగం వుంటుందన్నారు. అదేవిధంగా ఎక్కడా కూడా ప్లాస్టిక్ బెలూన్స్‌ని వాడకుండా అలంకరణకు అరిటాకులు, ఇస్తరాకులు, కొబ్బరి పట్లలతో అలంకరణలు చేసే విధంగా ప్రజల్లో అవగాహన పెంపొ ందిచేలా రూపొందించి ప్రదర్శనలో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ వినూత్న ప్రయోగం ప్రజలను మరింత ఆకట్టుకుని సింగిల్ ప్లాస్టిక్‌ను రూపుమాపడానికి ఉపయో గపడుతుందన్న భావనతో ఈ శకటం ప్రదర్శన ప్రధాన ధ్యేయంగా రూపొం దిస్తున్నారు.

# పులివెందుల జడ్పిటిసి ఎన్నిక గెలుపు పై సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్ళు

## ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులతో కలసి సంబరాలు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్



ఎన్టీఆర్ విగ్రహం వద్ద పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 14 ప్రభాకర్

వైనాట్ పులివెందుల అని ముందే చెప్పామని.. అది ఈ ఎన్నికల్లో గెలిచి చూపించామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి గెలుపుపై నగరంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో జడ్పీ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈ సంబరాలు జరిగాయి. బాణసంచా కాలుస్తూ డబ్బులు వాయిస్తూ టిడిపి శ్రేణులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 40 ఏళ్ల తర్వాత పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయన్నారు. ఇక్కడ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో ఈరోజు చూశారన్నారు. 40ఏళ్లుగా జగన్ రెడ్డి కుటుంబం అరాచకాలు చేస్తూ.. ఇక్కడ ఏకపక్షంగా విజయాల సాధిస్తోందన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లెం వేశారన్నారు. ఈ గెలుపు వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఉన్నారన్నారు. కేవలం ఒక పులివెందుల, ఒంటిమిట్ట మాత్రమే కాకుండా కడప జిల్లాలో ఎక్కడ చూసినా తెలుగుదేశం పార్టీ జెండా రెపరెప లాడుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమ ంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యు డు కోనంకి గంగారామ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మణసింహ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, నాయి బ్రాహ్మణ డైరెక్టర్ కడియాల కొండన్న, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, టిడిపి నాయకులు కృష్ణం రఘు, నాయుడమ్మ, ఓంకార్ రెడ్డి, ముస్తాక్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ చైర్మన్లు బాధ్యతగా పనిచేయాలి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి

## ఎమ్మెల్యే దగ్గుపాటి



ఎమ్మెల్యే క కృతజ్ఞతలు తెలియజేస్తు న్న కార్పొరేషన్ చైర్మన్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 14 ప్రభాతవార్త

ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పని చేయాలని పలు కార్పొరేషన్ల నూతన చైర్మన్లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ప్రభుత్వం మూడు రోజుల క్రితం పలు కార్పొరేషన్లకు నూతన చైర్మన్లను ప్రకటించగా.. ఇందులో అనంతపురం జిల్లాకు చెందిన నలుగురికి చైర్మన్లుగా అవకాశం వచ్చింది. చైర్మన్‌లుగా ఎంపికైన మాంసాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండు ప్రకాష్ నాయుడు, వీరశైవ లింగాయత, లింగ బలిజ కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ గడిపూటి నారాయణస్వామి, ఆరె కటిక ఫెడరేషన్ చైర్మెన్ హరికృష్ణలు ఎమ్మెల్యే దగ్గుపాటితో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన చైర్మన్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వారంతా ఎమ్మెల్యే ను వారు ఘనంగా సత్కరిం చారు. తమకు పదవులు వచ్చేలా సహకరించి నందుకు కృతజ్ఞతలు తెలి పారు. అనంతర చైర్మన్లను ఎమ్మెల్యే దగ్గుపాటి సన్మానం చేశారు.

ఎంతో మంది పోటీ ఉన్నా ప్రభుత్వం మీపై నమ్మ కంతో ఈ పదవులు ఇచ్చిం దని.. మీరు కూడా కష్టపడి పని చేసి ప్రభుత్వానికి మంచి తీసుకుని రావాలని ఎమ్మెల్యే సూచిం చారు. మీకు కేటాయిం చిన కులాలకు, విభాగాలకు న్యా యం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రజలకు సరైన వైద్య సేవలు అందించకపోతే చర్యలు తప్పవు

## - వైద్యులకు, సిబ్బందికి ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక - చెన్నేకొత్తపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తీరుపై అసహనం, వ్యక్తం చేసిన, ఎమ్మెల్యే పరిటాల సునీత



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త

ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రజలకు, సరైన వైద్యం అందించకపోతే చర్యలు తప్పవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో పరిణామాలపై ఆమె సీరియస్ అయ్యారు. గురువారం రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్‌లో వైద్యులతో సమావేశం నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఉన్న అస్తవ్యస్త పరిస్థితుల గురించి ప్రశ్నిం చారు. గత టీడీపీ ప్రభుత్వ ం హయాంలో కోట్లు నిధులతో ఆసుపత్రి నిర్మించామని ఆసుపత్రికి కావాల్సి న సౌకర్యాలు, సిబ్బందిని కేటాయించాం అన్నారు. కానీ ఇక్కడ రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదన్నారు. చిన్న వాటికి కూడా అనంత పురం, ధర్మవరం ఆసుపత్రులకు రెఫర్ చేస్తూ రోగులను ఇబ్బంది పెడుతు న్నారన్నారు. దీనిపై పత్రికలు, మీడియాలో కథనాలు వచ్చినా మీలో మార్పు రాలేదన్నారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురా వాలన్నారు. ఆసుపత్రిలో విద్యుత్ వోల్టేజి సమస్య గురించి ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. సరైన టెక్నీషియన్‌కు చూపిస్తే సమస్య పరిష్కారం అవుతుందని మీరు చేయలేకపోతే నేనైనా టెక్నీషియన్‌ను పంపిస్తానన్నారు. ఇక నుంచి ఇక్కడ రోగులు ఇబ్బంది పడితే దానికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

### అనంతపురం ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూవో బాధ్యతలు స్వీకరణ



రామునాయక్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 14 ప్రభాతవార్త

అనంతపురం ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూవోగా రామునాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి డీఎస్‌డబ్ల్యూవో పదోన్నతి పొంది అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు. దీంతో త్వరలో ఏఎస్‌డబ్ల్యూవోగా పదోన్నతి పొందనున్న బుక్క రాయసముద్రం ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ రామునాయక్ (గ్రేడ్–1)కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ సోషల్ వెల్ఫేర్ ఇన్‌చార్జ్ డీడీ ఖుష్బూ కొఠారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన డీడీని మర్యాద పూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూవోకు పలువురు సోషల్ వెల్ఫేర్ ఉద్యోగులు, వార్డెన్లు, ఇతర శాఖల ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.